JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 29-05-2026
Medchal - Malkajgiri । Friday 29-05-2026

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

Follow: jayabherinews

సంపుటి : 02 । సంచిక : 363
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 363 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## కేటీఆర్ వ్యూహాత్మక మౌనమా



జయభేరి, హైదరాబాద్, మే 28 :

ఎమ్మెల్యేగా.. ఎంపీగా.. కేంద్ర మంత్రిగా.. ఉద్యమ నాయకుడిగా.. ముఖ్యమంత్రిగా.. ప్రతిపక్ష నాయకుడిగా.. ఇలా అనేక పాత్రలను పోషించారు కేసీఆర్. సుదీర్ఘ రాజకీయ అనుభవంలో కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లను చవిచూశారు. ఉద్యమ సమయంలో అనేక రకాల విమర్శలు ఎదుర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించారు.. 2023 ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగుతున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఆశించిన స్థాయిలో స్థానాలు లభించకపోయినప్పటికీ.. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల్లో నమ్మకం కోల్పోకుండా ఉండేందుకు కేసీఆర్ అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.. పార్టీ 25 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇటీవల జగిత్యాల సభలో సూపర్ స్పీచ్ తో ఆకట్టుకున్నారు. పార్టీకి మళ్ళీ జవసత్వాలు అందించేందుకు కెసిఆర్ కృషి చేస్తున్నారు. అంతేకాదు ఇప్పుడు పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదును కూడా ప్రారంభించారు. ఇప్పటికే అన్ని జిల్లాల బాధ్యులతో కేసీఆర్ మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎక్కువ శాతం ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితం అవుతారు. ఆయనకు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. పైగా గజ్వేల్ ప్రాంతంలో ఆయనకు ...మిగతాది 2 లో

## ఇది ఎవరూ మరువలేని చరిత్ర

### ఇందిరమ్మ ఎంత ముఖ్యమో.. ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యం



*భారతదేశ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, తెలుగుజాతి గర్వించదగిన నాయకుడు ఎన్ టీ రామారావుల స్ఫూర్తితో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న సంకల్పంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.*

జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ అమీర్‌పేట్, మైత్రివనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. "దేశ చరిత్రను ఎవరు చదవాలన్నా, స్ఫూర్తి పొందాలన్నా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీని, తెలుగుజాతి గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్ ని స్మరించుకోవాలి.." అంటూ ఆ మహానాయకులు అందించిన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ దేశం ఉన్నంత కాలం వారి కీర్తి ప్రతిష్టలు నిలబడుతాయన్నారు. "నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు NTR కులాలు, మతాలు, భాషలకు అతీతులు. ఈ దారిలో ప్రయాణించే వారిలో స్ఫూర్తిని నింపడానికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర సంఘటన. తెలంగాణ నుంచి అనేక మంది నాయకులకు ఎన్టీఆర్ రాజకీయ భిక్ష పెట్టారు. ఇది ఎవరూ మరువలేని చరిత్ర" అని అన్నారు. "తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. హైదరాబాద్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మక భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించడమే కాకుండా ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఇక్కడికి రప్పించబోతున్నాం. కంపెనీలను రప్పించడమే కాకుండా తెలంగాణ యువతను దిగ్గజ కంపెనీల యజమానులుగా తీర్చిదిద్దే ప్రణాళికలతో ...మిగతాది 2 లో

## నాలుగు రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులు



జయభేరి, న్యూఢిల్లీ, మే 28 :

జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతల తర్వాత ఇదే తొలి పెద్ద పునర్వ్యవస్థీకరణభారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్ఠానం పలు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వంలో కీలక మార్పులు చేసింది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, త్రిపుర రాష్ట్రాలకు కొత్త పార్టీ అధ్యక్షులను నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు.తాజా మార్పుల ప్రకారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రిగా ఉన్న హర్ష్ మల్హోత్రాకు ఢిల్లీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. వీరేంద్ర సచ్‌దేవా స్థానంలో ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు. హర్యానా బీజేపీ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ అర్చనా గుప్తాను, పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సర్దార్ కేవల్ సింగ్ ధిల్లాన్‌ను, త్రిపుర సారథిగా డాక్టర్ అభిషేక్ దేబ్రాయ్‌ను నియమించారు.నితిన్ నబిన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీలో జరిగిన తొలి పెద్ద పునర్వ్యవస్థీకరణ ఇదే కావడం గమనార్హం. ఈ నియామకాల్లో పంజాబ్ అధ్యక్షుడి ...మిగతాది 2 లో

## ఈటెల, డీకేలలో ఎవరికి పదవి..?



*కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం త్వరలోనే భారీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ బీజేపీ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్రం నుంచి ఎవరికి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కబోతోంది? ఎవరి పదవి ఊడనుంది? ఎవరికి కొత్త బాధ్యతలు రానున్నాయి? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తికర చర్చ సాగుతోంది.*

జయభేరి, హైదరాబాద్, మే 28 :

ప్రస్తుత సమీకరణాల ప్రకారం.. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ల పదవులకు ప్రస్తుతానికైతే ఎలాంటి ఢోకా లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. అయితే, వారి శాఖల్లో మార్పులు చేర్పులు ఉండే అవకాశం ఉంది. కేంద్రంలో కిషన్ రెడ్డి పరపతి రోజురోజుకూ పెరుగుతోంది. అధిష్టానం వద్ద ఆయన మాటకే కీలక ప్రాధాన్యత లభిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక నుంచి మంత్రుల కోటా వరకు ఆయన అభిప్రాయం కీలకంగా మారింది. అయితే, మరోవైపు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పదవిపై వస్తున్న ఊహాగానాలకు అధిష్టానం చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. కొడుకు వివాదం నేపథ్యంలో మంత్రి పదవి నుంచి తొలగిస్తారనే ప్రచారం సాగినప్పటికీ, అధిష్టానం బండి జోలికి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.గతంలో ఆయనను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించడం వల్ల పార్టీ నష్టపోయిందని భావిస్తున్న హైకమాండ్, ఇప్పుడు మంత్రి పదవి నుంచి తప్పిస్తే ...మిగతాది 2 లో

## భారీగా తగ్గనున్న టెక్స్ట్ బుక్స్ ధరలు



- **ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల ధరలు తగ్గడంతో.. ఆర్థికంగా కాస్త రిలీఫ్**
- **పబ్లిషర్లు మాత్రం గతేడాది కంటే తక్కువ ధరకే పుస్తకాలను ముద్రించేందుకు ముందుకు రావడం గమనార్హం**

జయభేరి, హైదరాబాద్, మే 28 :

202627 విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు భారీ ఊరటను ఇచ్చే వార్త వచ్చింది. విద్యార్థుల పుస్తకాల ధరలు భారీగా తగ్గడం విశేషం. ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల ధరలు తగ్గడంతో.. ఆర్థికంగా కాస్త రిలీఫ్ లభించింది. గరిష్ఠంగా 20 శాతం వరకు ధరలు తగ్గడంతో విద్యార్థులు ఆనందంగా ఫీల్ అవుతున్నారు. ఒకవైపు యుద్ధం కారణంగా అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ.. పుస్తకాల ధరలు తగ్గడం గమనార్హం. అయితే ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం కొన్ని రోజుల క్రితం పుస్తకాల ప్రింటింగ్ కోసం.. టెండర్లను పిలిచింది. ఈ టెండర్లలో 3 ప్రింటింగ్ సంస్థలు గతం కంటే 20 శాతం తక్కువగా కోట్ చేయడంతో పుస్తకాల ధరలు దిగి వచ్చాయి. గతంలో ఒక్కో పేజీ ప్రింటింగ్ ధర 54 పైసలు ఉండగా.. అది ప్రస్తుతం 44.50 పైసలకు దిగి వచ్చింది. ఉదాహరణకు 1వ తరగతిలోని 3 పుస్తకాలు కలిపి గతేడాది రూ.247లు కాగా.. ఈసారి రూ.209కి తగ్గాయి. ఇక 10వ తరగతిలోని మొత్తం 8 పుస్తకాల ధర గత విద్యా సంవత్సరంలో రూ.1,078 ఉండగా ఈసారి రూ.900కి తగ్గింది. అంటే.. ఒక్క టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఈ ఏడాది రూ.178 ఆదా అయ్యాయి. జూన్ 5వ తేదీ నుంచి కొత్త పుస్తకాలు మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి.మరోవైపు.. పుస్తకాల ధరలు తగ్గినంత మాత్రాన.. నాణ్యత విషయంలో ఎలాంటి ...మిగతాది 2 లో



## షర్మిళకు రాజ్యసభ

జయభేరి, కడప, మే 28 :

దేశవ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల సందడి కనిపిస్తోంది. పది రాష్ట్రాల నుంచి 24 మంది ఎంపీలు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపికకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ నుంచి నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనుండగా.. ఆ పదవులన్నీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి. మరోవైపు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు సైతం రాజ్యసభ పదవి ఖాయమని ప్రచారం నడుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ వైపునకు తిప్పేందుకు షర్మిల కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా ఆమెను కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపిక చేస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతానికి ఆమెకు సానుకూలమైన వాతావరణం ఉన్నట్లు తెలుస్తోంది.కర్ణాటక నుంచి ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఆ మూడు పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం పదవీ విరమణ చేయనున్నారు. అయితే కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇది ఎవరూ మరువలేని చరిత్ర

ముందుకు వెళుతున్నాం" అని వివరించారు. "రాష్ట్రంలో 3.24 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. దానికి ఎన్టీఆర్ 2 రూపాయలకే కిలోబియ్యం పథకం. ఎన్టీఆర్ అమలు చేసిన కూడు, గుడ్డ, నీడ నుంచి స్ఫూర్తితో అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నాం. ఎన్టీఆర్ అమలు చేసిన జనతా వస్త్రాల పథకం స్ఫూర్తిగా ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నాం.." అని పలు పథకాలను ముఖ్యమంత్రి ఉదహరించారు.

"ఇందిరమ్మ ఆశీర్వాదం, ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రజాపాలనలో ప్రతిఫలిస్తుంది. ఇందిరమ్మ ఎంత ముఖ్యమో.. ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యం. వారిద్దరి కలయికనే ఈనాటి ప్రజాపాలన. వారి స్ఫూర్తితోనే అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తే ఎన్టీఆర్ వాటిని అమలు చేశారని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, పార్లమెంట్‌లో అందుకు అందరం మద్దతునిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు అండగా ఉండటం వల్లే ప్రజాపాలన ముందుకు సాగుతోందని పేర్కొంటూ భవిష్యత్తులోనూ సహకారం అందించాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీ, పీఏసీ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ కుమారులు నందమూరి రామకృష్ణ, మోహనకృష్ణతో పాటు కుటుంబ సభ్యులు, సినీరంగ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

## కేటీఆర్ వ్యూహాత్మక మౌనమా

విస్తారమైన వ్యవసాయ క్షేత్రం ఉంది. అందులో ధాన్యం పంటలు.. వాణిజ్యం పంటలు అన్ని పండుతాయి. క్యాప్సికం.. ముల్లంగి.. స్ట్రాబెరీ.. ఇంకా రకరకాల పంటలు అందులో సాగు చేస్తూ ఉంటారు. ప్రస్తుతం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో వరి కోతలు సాగుతున్నాయి. దీనికి సంబంధించి వరి కోతకు వచ్చిన హార్వెస్టర్ డ్రైవర్ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కెసిఆర్ ఫామ్ హౌస్ లో వరికోస్తున్నామంటూ అతడు ఒక వీడియో తీసి పోస్ట్ చేశాడు. అది కాస్త సోషల్ మీడియాలో విపరీతంగా సర్కులేట్ అవుతోంది. చివరికి కేసీఆర్ ఫామ్ హౌస్ లో వరి కోస్తున్న వీడియో కూడా ఈ తీరుగా సంచలనం సృష్టిస్తోందంటే మాటలు కాదని నెటిజన్లు అంటున్నారు.

**లైన్ దాటేస్తున్న కేటీఆర్**

కేటీఆర్ మాట్లాడుతున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉంటారు. కానీ ఇటీవల ఆయన లైన్ తప్పినట్టు కనిపిస్తోంది. ఆ మధ్య వరంగల్ లో ఒక సభ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ.. కొద్దిరోజుల్లో ఆయన కూర్చున్న కుర్చిని లాగి పడ దెం***తే అని అన్నారు. ఇది ఎంత సంచలనం కావాలో అంత సంచలనమైంది. దీంతో కేటీఆర్ మీద ఉన్న అభిప్రాయం కాస్త చాలామందిలో తగ్గిపోయింది. ఇప్పుడిక కేటీఆర్ హైదరాబాదులో జరిగిన ఓ మీటింగ్లో తన తండ్రి పార్టీని నిలబెట్టడానికి పడిన కష్టాన్ని వివరించే క్రమంలో.. ఒకప్పుడు కెసిఆర్ పరిస్థితి పార్టీని పెట్టినప్పుడు "గాలి వానలో.. వాన నీటిలో" అన్నట్టుగా ఉండేదని వ్యాఖ్యానించారు. దీని ముందు ఏం జరిగింది.. దీని తర్వాత ఏం జరిగింది అనే విషయాన్ని ఎవరూ పట్టించుకోరు. ఎందుకంటే కెసిఆర్ మీద కేటీఆర్ ఒక్క నెగిటివ్ వర్క్ మాట్లాడినా సరే అది వేరే విధంగా వెళుతూ ఉంటుంది. వాడుకునే వాళ్ళు దానిని 100 విధాలుగా ఉపయోగించుకుంటారు. అందువల్ల కేటీఆర్ లాంటి నాయకులు మాట్లాడుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేటి సోషల్ మీడియా కాలంలో బురద చల్లడమే అసలు సిసలైన రాజకీయం లాగా నడుస్తోంది. అలాంటప్పుడు సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే ఏదైనా విషయాలు చెబుతున్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. షుగర్ కొటెడ్ మందులాగా జనాల్లోకి ఎక్కించాలి. లేకపోతే ఇదిగో ఇలా అభాసుపాలు కావాల్సి వస్తుంది. కేటీఆర్ కావాలని అలా అన్నప్పుడు.. కాంగ్రెస్ నాయకులు లేదా బీజేపీ నాయకులు తమకు అనుకూలంగా ఆయన మాట్లాడినా మాటలను మార్చుకుంటారు. అంతేకాదు తమకు నచ్చినట్టుగా వాడుకుంటారు.

## షర్మిళకు రాజ్యసభ

అదే జరిగితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆశిస్తున్నారు. అయితే సిద్ధరామయ్య వర్గం దానిని అడ్డుకుంటోంది. మధ్యేమార్గంగా మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి పదవి అప్పగించి.. రాజ్యసభకు సిద్ధరామయ్యకు పంపిస్తారని తెలుస్తోంది. మరో రెండు రాజ్యసభ పదవుల్లో ఒకటి షర్మిలకు ఖాయం చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అటు డీకే శివకుమార్ వర్గం సైతం షర్మిలకు మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు షర్మిల. కానీ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. విలీన సమయంలోనే షర్మిలకు గట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరుపున రాజ్యసభ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఇప్పుడు దాని ప్రకారం కర్ణాటక నుంచి షర్మిలను ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఈ విషయంలో రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. షర్మిలకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులను మరింతగా ఆకర్షించవచ్చన్నది కాంగ్రెస్ ఆలోచన. వచ్చే ఎన్నికల నాటికి ఏపీలో సైతం ఓట్ల పరంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటే.. షర్మిల నాయకత్వాన్ని మరింత పెంచాలని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## ఈటెల, డీకేలలో ఎవరికి పదవి..?

మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని అంచనా వేస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సైతం బండి సంజయ్ కుటుంబ వ్యవహారంపై డిఫెన్స్ చేస్తూ, అది చట్టపరిధిలోని అంశమని క్లీన్ చీట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డి కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా మిన్నకుండిపోయారు.మంత్రి వర్గంలో కొత్తగా స్థానం సంపాదించుకునేందుకు రాష్ట్రం నుంచి గట్టి పోటీ నెలకొంది. కేంద్ర మంత్రి పదవి ఆశించిన వారిలో ధర్మపురి అర్వింద్‌తో పాటు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ ప్రధానంగా ఉన్నారు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేస్తే ఆ పదవి తనకే దక్కుతుందని అర్వింద్ ఆశలు పెట్టుకున్నప్పటికీ, బండి కంటిన్యూ అవుతుండటంతో ఆయన ఆశలు అడియాశలయ్యేలా కనిపిస్తున్నాయి. మరోవైపు రఘునందన్ రావు పేరును అధిష్టానం సీరియస్‌గా పరిగణించడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం రేసులో అందరికంటే ముందు వరుసలో నిలిచింది ఇద్దరే. ఒకరు ఈటల రాజేందర్ కాగా, మరొకరు డీకే అరుణ. రాష్ట్రం నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నందున, వీరిద్దరికీ కలిపి పదవులు ఇవ్వడం కష్టమే. దీంతో ఈ ఇద్దరిలో ఆ ఛాన్స్ ఎవరికి దక్కుతుందనేది ఉత్కంఠ రేపుతోంది.ఈటల రాజేందర్ మంత్రి పదవి కోసం గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నారు. గతంలో పార్టీలో చేరిన సమయంలో ఆయనకు అధిష్టానం ఇచ్చిన హామీలు కూడా ఉన్నాయి. పైగా ఈటల బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడం, ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో, ఆయనకు పదవి ఇస్తే రెండు వర్గాల నుంచి పార్టీకి మైలేజ్ వస్తుందని బీజేపీ భావించింది. ఇందులో కిషన్ రెడ్డి అభిప్రాయం అత్యంత కీలకంగా మారనుంది. కిషన్ రెడ్డి గనుక తన వీటో పవర్ ఉపయోగిస్తే, ఈటల కంటే డీకే అరుణ వైపే ఆయన మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మరి కిషన్ రెడ్డి మాటను పరిగణనలోకి తీసుకుని డీకే అరుణకు ఛాన్స్ ఇస్తారా? లేక ముందే ఇచ్చిన మాట ప్రకారం బీసీ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఈటల రాజేందర్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటారా? అనేది మోదీ తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంది.

## నాలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు

ఎంపికకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పు కీలకంగా మారింది. ప్రస్తుతం ఆప్ పాలనలో ఉన్న పంజాబ్‌లో కాంగ్రెస్ నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ రాజకీయ అవకాశాన్ని అందిపుచ్చుకుని కీలక శక్తిగా ఎదగాలని బీజేపీ భావిస్తోంది.ఈ కొత్త అధ్యక్షులు త్వరలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఇతర కేంద్ర నాయకులతో సమావేశం కానున్నారు. వీరి నేతృత్వంలో రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో కొత్త కార్యవర్గాల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది.

# ఒకవైపు శాంతి మంత్రం.. మరోవైపు యుద్ధ తంత్రం..!



పశ్చిమాసియాలో త్వరలోనే శాంతి నెలకొంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి శుభవార్త చెప్పారు. ఇరాన్ కూడా యురేనియం వదులుకునేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో ఇక అంతా మంచే జరుగుతుందని భావిస్తున్న వేళ అమెరికా ఆత్మరక్షణ పేరుతో ఇరాన్‌పై భీకర దాడులు మొదలు పెట్టింది. మరోమారు తన సైనిక బలాన్ని ప్రదర్శించింది. ఇరాన్ దక్షిణ తీర ప్రాంతాల్లోని బందర్ అబ్బాస్, క్వెష్మ్ పోర్టు సమీపంలోని సైనిక స్థావరాలు, క్షిపణి లాంచ్ ప్యాడ్లు, సముద్రంలో మైన్లు (మందుపాతరలు) పరచే బోట్లు, నేవీ బేస్‌లపై తీవ్ర దాడులు జరిపింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమోతీ హాకిన్స్ ఈ దాడులను "ఆత్మరక్షణ చర్య"గా సమర్థించారు. ఇరాన్ తీరం వెంట ఉన్న క్షిపణి స్థావరాలు తమ విమాన వాహక నౌకలు, యుద్ధ నౌకలకు నేరుగా ముప్పు కలిగించాయని, మందుపాతరలు పరచడానికి ప్రయత్నించే బోట్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. లర్క్ ద్వీపంలో కనీసం నలుగురు మరణించినట్లు సమాచారం. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ కూడా పాల్గొన్నట్లు కొన్ని వార్తా వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచ ఇంధన మార్గాల్లో ఆక్సిజన్‌గా భావించే హార్ముజ్ జలసంధి దాదాపు మూడు నెలలుగా స్తబ్దంగా మారింది. అమెరికా-ఇజ్రాయెల్ కూటమి, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఈ కీలకమైన నౌకా మార్గాన్ని అడ్డుకోవడంతో, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన హెచ్చరిక సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి 1967 సూయజ్ కాలువ సంక్షోభాన్ని గుర్తు చేస్తోంది.1967 అరబ్-ఇజ్రాయెల్ యుద్ధంలో సూయజ్ కాలువలో 15 నౌకలు చిక్కుకుపోయి, ఎనిమిదేళ్లపాటు అక్కడే కూరుకుపోయాయి. 'ఎల్లో ఫ్లీట్'గా ప్రసిద్ధి చెందిన ఆ నౌకలు తుప్పు పట్టి, చరిత్రలో ఒక హెచ్చరికగా మిగిలిపోయాయి. ఇప్పుడు హార్ముజ్‌లోనూ అదే దృశ్యం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్ని రోజులు ఈ దిగ్బంధనం కొనసాగుతుందో, ఎన్ని ఓడలు ఈ జలసంధిలో నిలిచిపోతాయో ప్రస్తుతం ఎవరూ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు. ఈ సంక్షోభం సైన్స్ ఫిక్షన్ లాగా అనిపించినా, వాస్తవం మాత్రం తీవ్రంగా ఉంది. సంక్షోభం ప్రారంభం నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్పష్టమైన దూరదృష్టితో ముందుకు వెళ్తోంది. హార్ముజ్‌పై ఆధారపడకుండా చమురు రవాణా చేసేందుకు ప్రత్యామ్నాయ పైప్‌లైన్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావొచ్చని అంచనాలు ఉన్నాయి. దౌత్య చర్చలు జరుగుతున్నా, దీర్ఘకాలిక ఉద్రిక్తతలు కొనసాగే అవకాశం ఉందని అబుదాబి అంచనా వేస్తోంది. ఇది ఒక దేశం మాత్రమే కాదు, మొత్తం గల్ఫ్ ప్రాంతం యొక్క భద్రతా వ్యూహంలో భాగం. సంక్షోభం త్వరలో ముగిసి, చమురు ధరలు అనియంత్రితంగా పెరగకుండా సమతుల్యత నిలుస్తుందని వారు నమ్ముతున్నారు. అయితే ఈ ఆశలు ఎంతవరకు వాస్తవ రూపం దాల్చేయనేది ప్రశ్నార్థకం. ప్రపంచవ్యాప్తంగా రోజుకు సుమారు 20 మిలియన్ బ్యారెల్స్ చమురు సరఫరా అంతరాయం కలిగింది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలు, అత్యవసర నిల్వలు విడుదల చేయడం ద్వారా తాత్కాలికంగా పరిస్థితిని నియంత్రించగలిగాయి. కానీ ఈ నిల్వలు ఎప్పటికప్పుడు అయిపోతాయి. ఇరాన్ సంకల్పం. ఆర్థిక ఒత్తిడి ఇరాన్ వైపు చూస్తే, తీవ్రమైన ఆర్థిక సవాళ్ల మధ్య కూడా వెనక్కి తగ్గే సంకేతాలు కనిపించడం లేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ క్షీణత వంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఉనికి కోసం పోరాటం కొనసాగుతోంది. రెండు వైపులా 'ముందుగా ఎవరు ఒప్పుకుంటారు' అని వేచి చూడడం జరుగుతోంది. ఇలాంటి స్థిరత్వం లేని ఎదురు చూపు ప్రపంచానికి మరింత నష్టం కలిగిస్తుంది. హార్ముజ్‌ను శాశ్వతంగా మూసివేయడం ఎవరికీ లాభదాయకం కాదు. త్వరిత తాత్కాలిక ఒప్పందం అవసరం. అయితే గత చరిత్ర చెప్పినట్లు, ఒక్కసారి సాధారణమైన సంక్షోభాలు కాలక్రమేణా దీర్ఘకాలిక సమస్యలుగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచ ఇంధన భద్రత ఇకపై భౌగోళిక రాజకీయాలపై ఆధారపడి ఉండదు. వైవిధ్యపరమైన సరఫరా మార్గాలు, పునరుత్పాదక ఇంధనాల వైపు వేగవంతమైన మార్పు, ప్రాంతీయ దేశాల మధ్య సహకారం - ఇవి భవిష్యత్ కోసం అనివార్యమైన అడుగులు. చరిత్ర నుంచి నేర్చుకోకపోతే, ఆర్థిక వ్యవస్థలు మాత్రమే కాదు, సమగ్ర ప్రపంచ స్థిరత్వం కూడా ప్రమాదంలో పడుతుంది. సమయం ఇంకా ఉంది, కానీ చాలా తక్కువగా ఉంది.ఏప్రిల్ 7న ప్రకటించిన సీజ్‌ఫైర్ అమలులో ఉన్నప్పటికీ ఇరాన్ తన సైనిక సామర్థ్యాన్ని వేగంగా పునరుద్ధరిస్తోందని అమెరికా ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఇది ఇరాన్‌కు స్పష్టమైన హెచ్చరిక. దోహాలో జరుగుతున్న కీలక దౌత్య ప్రయత్నాలుదాడులు జరుగుతున్న అదే సమయంలో ఖతార్ రాజధాని దోహాలో ఇరాన్-అమెరికా దూతల మధ్య కీలక చర్చలు సాగుతున్నాయి. ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వంలోని బృందం ఈ సంప్రదింపుల్లో పాల్గొంటోంది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అనేక అంశాలపై అవగాహన కుదిరినట్లు, అయితే ఇంకా కొన్ని కీలక సమస్యలు మిగిలి ఉన్నాయని తెలిపారు.ఇరాన్ ప్రధాన దృష్టి యుద్ధ ముగింపు (లెబనాన్‌తో సహా) వైపే ఉందని, ప్రస్తుతం అణు అంశాలను చర్చించడం లేదని స్పష్టం చేశారు.యుద్ధం పూర్తిగా ముగిస్తే 60 రోజుల వ్యవధిలో అణు సంబంధిత చర్చలు ప్రారంభించవచ్చని సంకేతాలిచ్చారు. ఖతార్ మధ్యవర్తిత్వం ఈ చర్చలకు కీలకమవుతోంది. లెబనాన్‌పైనా దాడులు జరగకుండా ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది.ఈ తరుణంలో అమెరికా 33 మిస్సైల్ సైట్లలో దాదాపు 30ను తిరిగి కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 70 శాతం మొబైల్ మిస్సైల్ లాంచర్లను మోహరించింది. ఇది ఇరాన్ ఎదురుదాడి సామర్థ్యాన్ని ఇప్పటికీ కాపాడుకోవాలన్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. మరోవైపు అమెరికా దాడులు ఇరాన్‌ను మరింత ఒత్తిడికి గురి చేసి చర్చల టేబుల్ వద్ద రాజీకి సిద్ధం చేయడానికి ఉద్దేశించినట్లు కనిపిస్తోంది. ఈ ద్వంద్వ వ్యూహం (దాడి + దౌత్యం) మధ్యప్రాచ్య రాజకీయాల సారాంశాన్ని బయటపెడుతోంది. స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ భద్రత, ఇరాన్ అణు కార్యక్రమ నియంత్రణ, ప్రాంతీయ స్థిరత్వం - ఇవన్నీ అమెరికా స్ట్రాటజిక్ లక్ష్యాలు. ఇరాన్ మాత్రం ఆర్థిక ఒత్తిడి, సైనిక నష్టాల నుంచి బయటపడి తన ప్రాంతీయ ప్రభావాన్ని కాపాడుకోవాలని చూస్తోంది.ఈ చర్చలు విజయవంతమైతే మధ్యప్రాచ్యంలో కొత్త శాంతి అధ్యాయం మొదలవుతుంది. ఇరాన్ ఆయిల్ ఎగుమతులు సాఫీగా జరగడం, ఆర్థిక ఉక్కిరిబిక్కిరి తగ్గడం, ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గడం వంటి సానుకూల ఫలితాలు వస్తాయి. కానీ ఒప్పందం కుదరకపోతే ఉద్రిక్తతలు మరింత పెరిగి పెద్ద యుద్ధంగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం రెండు వైపులా "ఒప్పందం కావాలి" అన్న కోరిక కనిపిస్తోంది. అయితే షరతులు, అణు అంశాలు, సైనిక నియంత్రణ వంటి విషయాల్లో ఇంకా తీవ్ర అసమ్మతి నెలకొని ఉంది.దోహా చర్చల ఫలితాలు రాబోయే రోజుల్లో ప్రపంచ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపించవచ్చు. మధ్యప్రాచ్య శాంతి ఎప్పుడూ సులభం కాదు. బాంబులు పడుతున్నప్పుడే దౌత్యం నడుస్తున్న ఈ ఆటలో ఏ చిన్న తప్పిదం కూడా సమస్యగా మారుతుంది. ఈ సంక్లిష్టతల మధ్య నుంచి నిజమైన శాంతి ఎలా ఉద్భవిస్తుందో చూడాలి.

# ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళి

**జయభేరి, హైదరాబాద్ , మే 28 :**

టీడీపీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ సీఎం నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ఆయనకు నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు గురువారం ఉదయం 6 గంటలకు చేరుకున్న ఆయన...తాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నేలపై నిశ్శబ్దంగా కూర్చుని ధ్యానం చేశారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ రావడంతో ఫ్యాన్స్ ఘాట్ వద్దకు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని ఎన్టీఆర్‌కు చెయ్యి ఇవ్వబోయి కింద పడ్డాడు. భద్రతా సిబ్బంది అతన్ని పక్కకు లాగేసేందుకు యత్నించగా ఎన్టీఆర్ సదరు అభిమానికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు కూడా ఘాట్ వద్దకు చేరుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



**ఆ ఆశయంతోనే కూటమి ప్రభుత్వం**

దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు.ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

**5 కోట్లు ఇచ్చిన వేమిరెడ్డి దంపతులు**

మరావతిలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు తొలిరోజే విరాళాల వెల్లువ కురిసింది. పార్టీకి ఆర్థికంగా అండగా నిలుస్తూ పలువురు నేతలు భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు. ముఖ్యంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రూ. 5 కోట్ల భారీ విరాళం ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించారు. వీరి ప్రకటన మహానాడులో ప్రధాన హైలైట్‌గా నిలిచింది.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ క్లస్టర్ నెం.3 మహానాడులో పాల్గొనగా, ప్రశాంతి రెడ్డి మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మహానాడులో పాల్గొన్నారు. తొలిరోజు మహానాడు ముగిసేసరికి పార్టీకి సుమారు రూ. 12 కోట్ల విరాళాలు అందాయి. వేమిరెడ్డి దంపతుల తర్వాత ఎంపీ సానా సతీష్ రూ. 1.5 కోట్లు ప్రకటించారు. అలాగే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, భాష్యం రామకృష్ణ తలో కోటి రూపాయల చొప్పున విరాళం అందించారు. మరోవైపు, మహానాడులో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ పవర్‌లా పనిచేస్తున్నాయని, దీనిని చూసి గొడ్డలి పార్టీ (వైసీపీ) ఓర్వలేక దుష్ప్రచారం చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. మహానాడు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఏ పేదవాడి ఇంటికి వెళ్లి చూసినా సూపర్ సిక్స్ పవర్ తెలుస్తుందని ఆమె అన్నారు.ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ, "తల్లికి వందనం" కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికే ఈ పథకాన్ని పరిమితం చేసిందని తెలిపారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు."స్త్రీశక్తి" పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 63 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. "దీపం2" ద్వారా 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తుంటే లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు."యువగళం" ద్వారా రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. డీఎస్సీ నియామకాలు, పరిశ్రమల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలతో యువతకు భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## భారీగా తగ్గనున్న టెక్స్ట్ బుక్స్ ధరలు

రాజీ ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రింటింగ్‌లో, బైండింగ్‌లో ఎలాంటి రాజీ లేకుండా.. మెరుగైన క్వాలిటీతో లామినేటెడ్ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఇక.. వరుసగా 4వ ఏడాది కూడా పాఠ్యపుస్తకాల ధరలు తగ్గడంతో.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పింది. 2023, 24 అకడమిక్ ఇయర్‌లో 10వ తరగతి విద్యార్థుల పుస్తకాల కోసం రూ.1,482 ఖర్చు కాగా.. 2025, 26లో అది రూ.1,078కు దిగి వచ్చింది. తాజా తగ్గింపుతో ఈ ఏడాది టెన్త్ టెక్స్ట్ బుక్స్ సెట్ ధర రూ.900కు తగ్గింది.అదే విధంగా 9వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.927 నుంచి రూ.776కు (రూ.151) తగ్గింది. 8వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.825 నుంచి రూ.690కి (రూ.135) తగ్గాయి. ప్రైమరీ క్లాసులకు కూడా ఒక్కో సెట్‌పై రూ.35 నుంచి రూ.60 వరకు ధరలు తగ్గాయి. ఇక సబ్జెక్టుల వారీగా పుస్తకాల ధర తగ్గింపు చూస్తే.. టెన్త్ మ్యాథ్స్ టెక్స్ట్ బుక్ ధర గతంలో రూ.225 ఉండగా.. ఇప్పుడు రూ.187కు తగ్గింది. సోషల్ పుస్తకం రూ.192 నుంచి రూ.160కి తగ్గింది. 9వ తరగతి మ్యాథ్స్ బుక్ రూ.201 నుంచి రూ.167కు.. 8వ తరగతి మ్యాథ్స్ రూ.205 నుంచి రూ.171కి తగ్గింది అయితే గతం కంటే ఇప్పుడు.. ముడి సరుకుల ధరలు 20 శాతం పెరిగినప్పటికీ.. పబ్లిషర్లు మాత్రం గతేడాది కంటే తక్కువ ధరకే పుస్తకాలను ముద్రించేందుకు ముందుకు రావడం గమనార్హం. గతేడాది ఎల్ 1 గా నిలిచిన ఆర్క్‌బర్డ్ సంస్థ పేజీకి 54 పైసలు కోట్ చేయగా.. ఈ ఏడాది నవతెలంగాణ ప్రింటర్స్, డీకే పబ్లికేషన్స్, సూపర్ ప్రింటర్స్ సంస్థలు కేవలం 44.50 పైసలకే పుస్తకాలను ప్రింట్ చేస్తామని ప్రకటించి.. ఎల్ 1గా నిలిచాయి.


# ఢిల్లీ గులాంలకు.. హైదరాబాద్ గులాబీకి చాలా తేడా ఉంది

- మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి
- కార్యకర్త జోలికొస్తే ఊరుకోం. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: 70MM సినిమా చూపిస్తాం!
- బోడుప్పల్ BRS సమావేశంలో మేడ్చల్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, చామకూర మహేందర్ రెడ్డి హాజరై, బూత్ కమిటీ సభ్యులకు నూతన డిజిటల్ సభ్యత్వ నమోదు, SIR (ఓటర్ల జాబితా సవరణ) అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో అధికారం కోల్పోవడం తాత్కాలికమేనని, విపక్షంలో ఉండే ఈ సమయం పార్టీ అంతర్గత బలాన్ని పెంచుకోవడానికి ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఢిల్లీ కేంద్రంగా నడిచే కాంగ్రెస్, బీజేపీల కంటే.. తెలంగాణ ప్రయోజనాల కోసం హైదరాబాద్ నుంచే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ పోరాడే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. గత పదేళ్ల BRS పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, 6 గ్యారెంటీలు, 420 హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సోషల్ మీడియా ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే "సోషల్ మీడియా వారియర్స్" తయారుచేయడమే లక్ష్యమని తెలిపారు. యువతను ఆకర్షించేందుకు డిజిటల్ సభ్యత్వ నమోదు కీలకమని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరే ప్రతి కార్యకర్తకు ఇది సాధారణ రాజకీయ పోరాటం కాదని, తెలంగాణ పునర్నిర్మాణంలో రెండో దశ ఉద్యమమనే భావన కల్పించాలని నాయకులు పిలుపునిచ్చారు. నాయకత్వం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ తన పూర్వ వైభవాన్ని చాటుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలకు ఆర్థిక భరోసా కంటే ఆత్మగౌరవ భరోసా, రాజకీయ రక్షణ చాలా ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్తులో 70MM సినిమా చూపిస్తామని, రానున్న రోజుల్లో 'డీ అంటే డీ' అనే విధంగా తలపడతామని హెచ్చరించారు. బాధితులకు లీగల్ సెల్ ద్వారా తక్షణ ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, స్థానిక నేతలు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీను, బోడుప్పల్ నాయకులు కొత్త రవి గౌడ్, సామల సందీప్ రెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, కాటిపల్లి రాంచంద్రరెడ్డి, బండారం శ్రీధర్ గౌడ్, రమేష్ యాదవ్, మీసాల కృష్ణ, అలీం, రవికుమార్, ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, బాలమల్లేష్, నాగేశ్వర్ గౌడ్, బొమ్మక్ విశ్వనాథం, రాసాల మహేష్ యాదవ్, ఉప్పరి విజయ్, కీర్తన్, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, బూత్కమిటీసభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**జయభేరి, మేడిపల్లి :**

బక్రీద్ పర్వదినం సందర్భంగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, మస్జీద్‌ఏకుతుబ్షాహీ అలంగిర్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యకూబ్ నివాసంలో నిర్వహించిన ప్రత్యేక బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, మానవత్వానికి ప్రతీక. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్, సుమన్ నాయక్, నాయకులు బీరప్ప, ఖాదర్, సమీ, బోలేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు



**జయభేరి, మల్కాజిగిరి :**

బక్రీద్ సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్ మల్కాజిగిరి బోయినపల్లి వద్ద ఉన్న ఈద్గా, సరూర్ నగర్ కట్ట మీద ఉన్న ఈద్గాలను పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

---

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

- బక్రీద్ ఉత్సవాల్లో పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సీసా వెంకటేష్‌గౌడ్, బుక్కా సుమన్, తదితరులు పలువురు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు బక్రీద్ వేడుకలలో పాల్గొని వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు, అసర్ల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

---

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు వెళ్లి తమ యోగక్షేమాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక నమాజ్ అనంతరం ప్రతి ఒక్కరిని ఆలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తమ ఇండ్లకు వద్దకు వచ్చి తిప్పి వంటకాలు ఆరాధించారు. ఈద్గాల వద్దకు నాయకులు ప్రజాప్రతినిధులు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో గురువారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను గ్రామం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అలాగే కౌకుంట్ల, చౌదర్పల్లి, దేవరకద్ర లలో కూడా ముస్లిం సోదరుడు బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

---



## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9:30 గంటలకు చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ లో చిన్నచింతకుంట మండలానికి చెందిన కళ్యాణ,లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ లబ్ధిదారులకు అందజేయనున్నారు. అలాగే సాయంత్రం 4 గంటలకు దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కో ఆప్షన్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారు. అనంతరం అక్కడ కూడా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

---

## నేడు దేవరకద్రలో కొలువుదీరనున్న కోఆప్షన్లు

- హాజరుకానున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**


మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీలో శుక్రవారం కోఆప్షన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీగా ఏర్పాటైన తర్వాత మున్సిపాలిటీలో కోఆప్షన్లను నియమించడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఎట్టకేలకు దేవరకద్ర మున్సిపాలిటీలో కోఆప్షన్లు కొలువుదీరనున్నారు. కో ఆప్షన్ పదవుల కోసం చాలామంది ఆశావాహులు ఆశపడ్డారు. కానీ ఆ అదృష్టం ఎవరిని వివరిస్తుందో వేచి చూడాల్సిందే.

---

## నడిచిన కాళ్లను నరికేసిన మృగత్వం

- చేవెళ్ల గడ్డపై కన్నీటి గాయం!
- కడియాల కోసం కడతేర్చిన కసాయిలు...
- గొంతు కోసి.. కాళ్లను నరికి..!
- మానవత్వం.. సమాజమా.. ఎటుపోతోంది నీ గమ్యం?

**జయభేరి, హైదరాబాద్ :**



**కడియాల కోసం..తల్లి లాంటి మహిళను చంపేశారే..పసిడి కమ్మలకై...ప్రాణాలనే తీసేశారే! చేవెళ్ల గడ్డపై...చీకటి రాత్రి కన్నీరు కార్చేనే... ఆభరణాల ఆశల ముందు... మానవత్వం మృత్యువాత పడింది.. నడిచిన కాళ్ళను నరికేసిన మృగత్వంచూసి చలించిపోతోంది మానవత్వం..సమాజమా! ఎటుపోతోంది నీ గమ్యం?పసిడి కాంక్ష ముందు ప్రాణం అంత చులకనా?...**

**ప్రాణంపై దయ చూపని ఘోరం!**

ఆభరణాల కోసం ఓ మహిళను దారుణంగా హత్య చేసిన సంఘటన చేవెళ్ల మండలంలోని ఈర్లపల్లి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొల్లపల్లి అనుబంధ గ్రామమైన ధర్మసాగర్‌కు చెందిన ఎరుకుల మైసమ్మ(48)కు ముప్పై ఏళ్ల కిందట వివాహమైంది. అనంతరం కొన్నేళ్లకు ఆమె భర్త చనిపోయాడు. దీంతో కొడుకు సురేశ్‌తో కలిసి ఆమె ధర్మసాగర్‌లోనే ఉంటుంది. కొడుకుకి వివాహం కావటంతో వేర్వేరుగా ఉంటున్నారు. మైసమ్మ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంది. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. బుధవారం మధ్యాహ్నం ఈర్లపల్లి సమీపంలో ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

**నిర్మానుష్య ప్రదేశంలోని తీసుకెళ్లి..?**

ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించి మైసమ్మగా నిర్ధారించారు. దుండగులు ఆమెను నిర్మానుష్య ప్రదేశంలోని తీసుకెళ్లి గొంతు కోసి రెండు కాళ్లను నరికి 50 తులాల కడియాలు, చెవి కమ్మలు దోచుకెళ్లారు. తాగిన మైకంలో ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ భూపాల్‌శ్రీధర్ తెలిపారు. దర్యాప్తులో మరిన్ని విషయాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.

---

## తెలంగాణ రాష్ట్రంలోని టిడిపికి పూర్వ వైభవం తథ్యం

- ఎన్టీఆర్ కు నివాళులర్పించిన రేగు బాలనరసయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, మే 28 :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాలు గురువారం యాదగిరిగుట్ట పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి రేగు బాలనరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అనాడు రూపాయికి కిలో బియ్యం పథకం తీసుకొచ్చి అన్నార్తుల ఆకలి తీర్చిన మహానీయుడని అన్నారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను తీసుకువచ్చి రైతాంగానికి,ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం కల్పించారని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ పటంలో నిలిపిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆ మహనీయునికి భారతరత్న పురస్కారం ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబునాయుడు హైదరాబాద్ లో ఐటి తీసుకువచ్చి సైబరాబాద్ నిర్మాణం చేపట్టి ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు.

**తెలంగాణ రాష్ట్రంలోని టిడిపికి పునర్ వైభవం : రేగు బాల నరసయ్య**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీకి పునర్ వైభవం రావాలని రేగు బాల నరసయ్య ఆకాంక్షించారు. ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన వారిలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబు రావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, భువనగిరి పార్లమెంటరీ పార్టీ సభ్యులు గుండా భాస్కర్, నాయకులు సుంచు యాదగిరి, దుర్గపతి కృష్ణ,రాజా సింగ్, సీసా రాజు కుమార్, శేషగిరి రావు, శివరాత్రి కిష్టయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెంద వద్దు

■ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**జయభేరి, యాదగిరిగుట్ట, మే 28 :**


తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెంద వద్దు అని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను, అకాల వర్షాల వల్ల తలెత్తిన పరిస్థితులను తెలంగాణ రాష్ట్ర మంత్రులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రామాజిపేట ఐకేపీ సెంటర్ గోదాం పరిశీలించి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఆకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ప్రతి గింజనూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వర్షానికి తడిసిన 9,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు. ప్రస్తుత రబీలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో భాగంగా ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కొనుగోళ్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని 8.15 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందని, ఇందుకు గాను రూ. 10,097 చెల్లింపులను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసిందని స్పష్టం చేశారు. రైతులు తమ ఎలాంటి పంటను అమ్ముకోవడంలో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం రవాణా వేగవంతం చేసేందు అవసరమైతే ఇసుక లారీలను కూడా ధాన్యం రవాణాకు మళ్లించాలని అధికారులను తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

### ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నయ్

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. ఈఏడాది ఊహించిన దానికంటే ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందన్నారు. కొంత మంది యాత్రలు చేస్తున్నారని, వడ్లు అంటే కూడా తెలియని వారు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. మద్దతు ధర ప్రకటించిన ప్రకారం రైతులు పండించిన ధాన్యాన్ని సేకరిస్తూ అత్యధిక మొత్తం డబ్బులు జమ చేశామన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ ఆక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణా రెడ్డి, వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# జాడ లేని జాబ్ క్యాలెండర్...?

- ■ ఇంకెన్నాళ్లు నిరుద్యోగులకు ఈ నిరీక్షణ..?
- ■ ఊసులేని యువ వికాసం పథకం...!
- ■ పుస్తకాల కుస్తీతో అస్తవ్యస్తంగా నిరుద్యోగుల పరిస్థితి...!
- ■ నీళ్లు, నిధులు, నియమాకాల కోసం సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు గుండు సున్నా...!
- ■ త్వరలో త్వరలో నోటిఫికేషన్ అని నిరుద్యోగులను తీవ్ర అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..!
- ■ కోచింగ్ సెంటర్లలో చేరి నోటిఫికేషన్లు లేక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న నిరుద్యోగులు....!!



**జయభేరి, షాద్ నగర్, మే 28 :**

జాడ లేని జాబ్ క్యాలెండర్. లక్షల రూపాయలు అప్పుచేసి హైదరాబాద్ నగరంలో పలు కోచింగ్ సెంటర్లలో కోచింగ్ లు తీసుకుంటూ ఇంకెప్పుడు నోటిఫికేషన్ ఇంకెప్పుడు నోటిఫికేషన్ అని ఎదురుచూస్తూ ఎదురుచూస్తూ లక్షల రూపాయలు అప్పులు చేసి వడ్డీలు కడుతూ ఇల్లు వదిలి పట్నానికి ఉద్యోగం కోసం పనమైన నిరుద్యోగుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారింది. కనీసం హాస్టల్ ఫీజులు కట్టలేక తినడానికి తిండిలేక మూడు పూటల భోజనం ఒక పూటకు కుదించుకుని కష్టపడుతున్న నిరుద్యోగులకు నీళ్ల నిధులు నియామకాలు అని సాధించుకున్న తెలంగాణలో ఆఖరికి కన్నీరే మిగిలింది.

**త్వరలో త్వరలో నోటిఫికేషన్ అని మొసలి కన్నీరు కారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...! నిరుద్యోగులు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్నచూపు...!**


జూన్ 2 వ తేదీనాడు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుంటే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు అంటున్న నిరుద్యోగులు... త్వరలో త్వరలో అని నిరుద్యోగులను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని నిరుద్యోగులు తీవ్రంగా మండిపడుతున్నారు. పోలీసు, గ్రూప్ 1,2,3 4, జిపిఓ, వంటి శాఖలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేసి నూతన నోటిఫికేషన్లు జారీ చేయాలని నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నిసార్లు ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి వినతులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం మౌనం పాటిస్తూ కాలయాపన చేస్తుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులందరికీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేదంటే మరో తెలంగాణ ఉద్యమం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న తెలంగాణ నిరుద్యోగులు.

**ఊసులేని రాజీవ్ యువ వికాసం..**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా జీవనం కొనసాగిస్తున్న అర్హులకు యువ వికాసం పేరిట చేయూత అందించి వారిని ఆర్థికంగా ఆదుకుంటామని రాజీవ్ యోవికాసం అనే పథకం ప్రారంభించి ఇప్పటివరకు పూర్తి చేయకుండా! రాష్ట్ర ప్రభుత్వం మౌనం పాటిస్తూ పథకాలు ఎన్నో కానీ ఒకటి కూడా నిరుద్యోగులకు ఉపయోగకరంగా లేదని, హామీలు కాదు!! అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం లేదని తీవ్రంగా మండిపడుతున్న నిరుద్యోగులు...

# బరువెక్కిన హృదయాలతో మృతులకు అంతిమ వీడ్కోలు

■ శోకసంద్రంలో డోకూర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం అప్పుల బాధ భరించలేక ఈనెల 26న అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. మృతిచెందిన ఓకే కుటుంబంలో ని నలుగురు మృతులకు బుధవారం రాత్రి గ్రామస్తులు బరువెక్కిన హృదయాలతో వీడ్కోలు పలికారు. గ్రామ స్మశాన వాటికలో అంతిమ సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని సలికేలపురంలో దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన గంగుల నర్సిములు (40) తన భార్య పిల్లలతో కలసి సలికేలపురం శివారులో ఓ మామిడి తోటను లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. అక్కడ తన భార్య ఎల్లమ్మ (36), కుమారుడు సాయి నిహాల్ (15), కూతురు సాహితీ శ్రీ (13)లతో కలిసి తోటలోనే ఉన్న ఓ ఇంటిలో గంగుల నర్సిములు ఉంటున్నారు. ఈ క్రమంలో వ్యాపారం కోసం కొన్ని లక్షల రూపాయల అప్పును గంగుల నర్సిములు చేయాల్సి వచ్చింది.

అయితే అప్పుల బాధ ఎక్కువ కావడంతో నర్సిములు తన భార్య, కొడుకు, కూతురులను అక్కడే ఉన్న నీటి సంపులో కాళ్లు చేతులు కట్టేసి అక్కడే ఉన్న లోపే నా సంపులో పడేశాడు. ఆ తర్వాత ఈ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇంట్లో అందర్నీ చంపేశాను.. తాను కూడా ఉరి వేసుకుంటున్నాను.. అని చెప్పి తాను కూడా అక్కడే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అయితే పోస్టుమార్టం అనంతరం మృతుల మృతదేహాలను వారి స్వగ్రామమైన డోకూర్ గ్రామానికి తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఓకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులను ఒకేసారి స్మశాన వాటికకు తీసుకెళ్లడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. మృతుల అంత్యక్రియలకు గ్రామస్తులంతా ఒక్కసారిగా తరలివచ్చారు. మృతులను ఒకరు పక్కనే ఒకరిని ఖననం చేశారు. ఈ దృశ్యం చూపర్లను ఎంతగానో కలిసివేసింది. ఒకేసారి ఒక కుటుంబం మృతి చెందడాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుల కుటుంబ సభ్యులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు.



## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే జిఎంఆర్ పండుగ శుభాకాంక్షలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈవి వెహికల్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండల కేంద్రంలో గురువారం ఆర్ ఆర్ కె మోటార్స్ ఈవి షోరూంను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యాజమాన్యానికి ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లాలో ఘనంగా బక్రీద్ వేడుకలు

■ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు




**జయభేరి, దేవరకద్ర :**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గురువారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్ జిల్లాలలో కూడా బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది ముస్లిం సోదరులు రంజాన్, బక్రీద్ పండుగలను సాంప్రదాయ రీతిలో భక్తశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే బక్రీద్ పండుగ వేడుకలను సాప్రదాయ రీతిలో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ సమీపంలోనున్న ప్రార్థన స్థలాలైనా ఈద్గాల వద్దకు నూతన వస్త్రాలు ధరించి ఊరేగింపుగా వెళ్లి రెండు రకాతుల ప్రత్యేక నమాజ్ చదివి తమ యోగ క్షేమాల కోసం ముస్లిం సోదరులు ఆ దేవుడ్ని వేడుకున్నారు. అనంతరం ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్దకు ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇండ్ల వద్దకు వచ్చి ముస్లిం సోదరులు పండుగ సందర్భంగా ప్రత్యేకంగా చేసిన తీపి వంటకాలను ఆరగించారు. దైవ మార్గంలో పొట్టేళ్లను బలి ఇచ్చి వాటి మాంసాన్ని మూడు భాగాలుగా చేసి పంపిణీ చేశారు.

## కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న ప్రశాంత్ రెడ్డి



**జయభేరి, దేవరకద్ర :**

అస్సాం రాష్ట్రంలోని గౌహతి నగరానికి సమీపంలో నీలాచల్ కొండలపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కామాఖ్య అమ్మవారిని గురువారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు.



## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ కు చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులు చందంపేట పి ఎ సిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, AE చందు నాయక్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ తినిపించినారు. మిత్రులు వచ్చి అభినందనలు తెలియజేసినందుకు మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేసినారు.


## మున్సిపల్ సిబ్బందితో కలిసి పారిశుద్ధ పనులు చేపట్టి వార్డు శుభ్రం



**జయభేరి, దేవరకొండ :**

బక్రీదు పర్వదినాని పురస్కరించుకొని పారిశుద్ధ పనులను చేపట్టిన 18వ వార్డు కౌన్సిలర్ అంజి గౌడ్ ముస్లిం సోదరులు నిర్వహించుకునే పర్వదినాన్ని పురస్కరించుకొని వార్డులో కౌన్సిలర్ అంజి గౌడ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పారిశుద్ధ పనులు చేపట్టి వార్డును శుభ్రం చేపించినారు. వార్డు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని.. ఈ సందర్భంగా ముస్లిం సోదరి, సోదరమణులకు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామ్రేడ్ శాండిల్య అన్నకి జన్మదిన శుభాకాంక్షలు



**జయభేరి, దేవరకొండ :**

నల్గొండ మాడ్యుల్ ఆఫీస్ బేరర్స్ కామ్రేడ్స్ తరపున SBISUHC హైదరాబాద్ సర్కిల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్, నల్గొండ (AO) OBC ఆర్గనైజింగ్ సెక్రటరీ NVT కలసి శాలువాతో సత్కరించి బోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. SBI OBC ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ రాష్ట్ర అధ్యక్షుడు NVT, ప్రధాన కార్యదర్శి రాజు కుమారి శెట్టి కలసి శాలువాతో సత్కరించి బోకే అందజేసి శాండిల్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సైబరాబాద్ DGM(B&O) గా రిపోర్ట్ చేసిన Ms S Suman ని, అధ్యక్షుడు NVT, ప్రధాన కార్యదర్శి రాజు కొమిరిశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాదాపూర్ RM గా రిపోర్ట్ చేసిన G శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగువాడి కీర్తిని నలుదిశలా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్

■ PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**జయభేరి, హైదరాబాద్ :**



తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం, తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో పద్మ శ్రీ, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు, ఎన్టీఆర్ 103వ జయంతిని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా, కుల, మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. శ్రీ.నందమూరి తారకా రామారావుకి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని గాంధీ తెలియజేసారు. అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని PAC చైర్మన్ గాంధీ కొనియాడారు.

రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు, యువతకు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ సృష్టించారని, మరణం లేని జననం.

తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని, పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు, బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని, ఆస్తి హక్కు కలిపించారని, మహిళలకు రిజర్వేషన్, మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహానుబావుడు ఎన్టీఆర్ అని PAC చైర్మన్ గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాల పేరుతో నిరుపేదలను మోసం

■ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని రూ.20 కోట్లు కాజేసిన తెలంగాణ బీజేపీ నాయకుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**జయభేరి, హిమాయత్‌నగర్ :**

హిమయత్‌నగర్ డివిజన్ విఠల్‌వాడికి చెందిన బీజేపీ సెంట్రల్ జిల్లా సెక్రటరీ కే. నర్సింగ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చంగిచర్ల గ్రామంలోని సర్వే నంబర్ 58లో ఇళ్ల స్థల పట్టాలు ఇప్పిస్తానని చెప్పి వెయ్యికి పైగా పేద కుటుంబాల నుంచి కోట్లల్లో డబ్బులు వసూలు చేశారని ఆరోపణ. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే.. తన వెనుక బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి ఉన్నారని బెదిరింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసులను, ప్రభుత్వాన్ని కోరిన బాధితురాలు కరిష్మ జైస్వాల్. ఇళ్ల స్థలాల పేరుతో నిరుపేదలను మోసం చేసిన బీజేపీ నేత నర్సింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. పేద ప్రజలకు మాయ మాటలు చెప్పి 60 నుంచి 100 గజాల ఇండ్ల స్థలం కోసం ఒక్కొక్కరిని దగ్గరి నుండి 50 వేల నుండి 3 లక్షలకు వరకు వసూలు చేసి నట్టేట ముంచాడని ఆవేదన.. పట్టాలు అందుకున్న పేదలు చెంగిచర్ల సర్వే నెంబర్ 58 వద్దకు వెళ్లి చూడగా అది ప్రభుత్వ భూమి అని తెలియడంతో.. ఇచ్చిన పట్టాలను తీసుకొని భూ పరిపాలన కమీషనర్ కార్యాలయానికి వెళ్లి మొరపెట్టుకున్న బాధితులు.. అక్కడ విచారణ చేసి ఇవి నకిలీ పట్టాలు అని తేల్చిన అధికారులు.. ఈ వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించి సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



## ఆశా దీపికకు ఘన స్వాగతం

**జయభేరి, హైదరాబాద్ :**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మిస్సెస్ ఇండియా అవార్డు గెలుపొంది ప్రపంచ అందాల పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైన ఆశా దీపిక కు ఘన స్వాగతం లభించింది. బెంగళూరులోని పెదర్ లైట్ హోటల్లో భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 30 మంది మోడల్స్ మధ్య మూడు రోజులపాటు జరిగిన పోటీలో మిస్సెస్ ఇండియా కాస్ మూస్క్ ఆర్గనైజేషన్ ద్వారా ఈ పోటీలు జరిగినట్లు చెప్పారు. యూనిటీ ఆర్గనైజేషన్ ద్వారా మిస్సెస్ వరల్డ్ పోటీలకు వచ్చే సెప్టెంబర్ లో వెళ్లబోతున్నట్టు ఆమె తెలిపింది. యూనిటీ వరల్డ్ అండ్ ఆర్గనైజేషన్ లో నేను ఒక్కదాన్నే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్గనైజ్ చేస్తున్నాను అని తెలిపారు. ఫైనల్ గా నేషనల్ లెవెల్ లో ఇండియాను కూడా రిప్రెజెంట్ చేస్తున్నట్టు తెలిపారు. తాను ఏఐలో వర్క్ చేస్తున్నట్టు తెలిపారు. నాకు చాలా ఆలోచనలు ఉన్నాయి అన్ని ప్రభుత్వాలలో పనిచేయాలన్నది తన కోరిక అని చెప్పారు. ప్రపంచంలో భారతదేశానికి ఉత్తమమైన ప్రాధాన్యత లభించాలని విధంగా తాను పనిచేయాలనుకున్నట్టు వెల్లడించారు. టెక్నాలజీలో తను మామూలు పర్సన్ అని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నమెంట్ లో ఒక ప్రాజెక్టు చేయడానికి ఒప్పుకున్నాను అని తెలిపారు. తాను పుట్టింది తెనాలి పట్టణంలోని కానీ పెరిగింది మొత్తం హైదరాబాదులోనే అని చెప్తూ తాను పక్క హైదరాబాదునని ప్రస్తుతం యుఎస్ లో ఉంటూ తన కెరియర్ అంతా యూఎస్ లోనే గడిచిందని మోడలింగ్ చేయడానికి భారతదేశానికి వచ్చినట్టు తెలిపారు.

## తెలంగాణలో ఆంధ్రా ఆటలు సాగావు



**జయభేరి, హైదరాబాద్ :**

పవన్ కళ్యాణ్, చంద్రబాబులకు సిగ్గు శరం ఉంటే హైదరాబాద్ వదిలి అమరావతికి వెళ్లిపోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామ్యేల్ అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్ట్ చేసేందుకు ఆంధ్రా పోలీసులు వస్తారా? ఇంకెక్కడి ఆంధ్రా.. గల్లా పట్టి నూకితే ఎప్పుడో పారిపోయారనిఅ న్నారు. మీ అయ్య జాగీరు ఉందా హైదరాబాద్లో? ఇక్కడ ఎందుకు ఉంటున్నారు? బతకమని వదిలేస్తే తెలంగాణను ఆగం చేద్దాం అని చూస్తావా చంద్రబాబు? నీ ఏడుపు ఏదో అమరావతిలో ఏడువు, లేకపోతే కుప్పంలో ఏడువు..అంతేకాని మా దగ్గర నీ ఆటలు సాగవని అన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**



విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత, డా. పద్మభూషణ్ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని ప్రగతి నగర్ సమీపంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళి ఆధ్వర్యంలో సుమారు 3,000 మంది సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టి.పి.సి.సి. మాజీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి హాజరై, నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటిన మహానటుడని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ప్రజాసేవా జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బొమ్ము తాతి రెడ్డి, చిట్ల దివాకర్, కడియాల ఇందిరా, కొలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, శ్రీదేవి, యశోద, గిరిజా కుమారి, వేదగిరి పవన్, రవీంద్రనాథ్ టాగూర్, కాజా కళ్యాణ చక్రవర్తి, యడ్లపల్లి నాగేశ్వర రావు, కంకణాల శివాజీ, వారగాని వాసు, మౌళేశ్వర్ రావు, పల్లూరి సత్య ప్రసాద్, సురేందర్, పార్వతిని అంజనీయ వర్మ, మెడ శ్రీనివాసరావు, తలశిల కిరణ్, వెనిగళ్ళ వినయకుమార్, బోయపాటి వీరయ్య, బండ్ల విజయ్ కుమార్, సందిరెడ్డి హరిబాబు, వసంతం హనుమంతరావు, బొల్లి ప్రకాష్, బండ్లమూడి సత్యనారాయణ, ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం, హనుమంతరావు, వసంతం విజయ్, ముక్కపాటి మురళీకృష్ణ, ఉప్పలపాటి ప్రశాంత్, పాటిబండ్ల హరీష్, మందలపు రమేష్, శ్రీనివాస రాజు, గుడిపూడి రవీంద్రబాబు, కృష్ణయ్య చౌదరి చలసాని కృష్ణ చైతన్య, బిట్టు చౌదరి, రావి హేమంత్ పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**



స్వర్ణీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని హైటెన్షన్ రోడ్‌లో కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో అలాగే జమ్మిగడ్డలో NTR అభిమాన సంఘం అలాగే మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని NTR అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినీరంగంలో కూడా చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.

తెలుగు జాతి గర్వించదగ్గ మహానుభావుడైన ఎన్టీఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, టీడీపీ, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ ఫైర్

**జయభేరి, హైదరాబాద్ :**

కర్ణాటక సీఎం సిద్ధి రామయ్యను సీఎం పీఠం నుండి తొలగిస్తూ కాంగ్రెస్ బీసీలకు ద్రోహం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కర్ణాటక సీఎం సిద్ధి రామయ్యను తొలగించడం అన్యాయం . బీసీలు పాలకులుగా ఉండటం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. రాహుల్ గాంధీ మాటలకు, ఆచరణకు ఎక్కడ పొంతన లేదని అన్నారు. రాహుల్ గాంధీ నోట పేరుకే కులగణన, ఎవరి వాటా వారి కే అన్నమాట అన్నది నీటి మూట లాంటిది. దేశంలోని 29 రాష్ట్రాల్లో కాంగ్రెస్ సీఎంలు నాలుగు రాష్ట్రాలు మాత్రమే. అందులో సిద్ధిరామయ్య తప్ప మూడు రాష్ట్రాల సీఎంలు అగ్రవర్ణాలే . నేడు కర్ణాటక సీఎం సిద్దరామయ్యను తొలగించడంతో ఇక నాలుగు రాష్ట్రాలు అగ్రకుల సీఎంలే . తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఇక కర్ణాటక రాష్ట్రం కూడా కాంగ్రెస్ అగ్రకులలాకే సీఎం పీఠం కట్టబెడుతుంది. బిసి గొర్రె కాపరుల కుటుంబం నుండి వచ్చిన సిద్ధరామయ్యను తొలగించి బడా వ్యాపార వేత్త, అగ్రకులానికి చెందిన డీకే శివకుమార్ నియమించి కాంగ్రెస్ పార్టీ దేశంలో సామాజిక న్యాయాన్ని బొంద పెట్టింది . నాటి నెహ్రూ కాంగ్రెస్ నుండి నేటి రాహుల్ కాంగ్రెస్ వరకు బీసీలకు అన్యాయమే జరుగుతుంది.

## రేవంత్ ప్రభుత్వ పాలసీలు తుగ్లక్ పాలసీలు

■ రేవంత్ 2034 వరకు నేనే సీఎం అంటున్నావు కదా.. నీకు దమ్ముంటే ఇప్పుడే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని సవాలు విసురుతున్న.

■ దద్దమ్మ ప్రభుత్వం ఎన్నుకున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

■ వెంటనే ప్రతి గింజ కొనుగోలు చేయాలని హెచ్చరిస్తున్నాము.

■ ఎంపి ఈటల రాజేందర్.



**జయభేరి, నిర్మల్ :**

రైతు గోస బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేఎల్పీ లీడర్ మహేష్ రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రైతులతో మాట్లాడారు. ఇరవై రోజుల నుండి పట్టించుకోలేదు. ఈరోజు హడావుడిగా తరలిస్తున్నారు. ఒక్క క్వింటాకు 80 రూపాయల నుండి 100 రూపాయలు మేమే ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది.. హమాలికి 50 రూపాయలు, లారీకి 30 రూపాయలు ఇస్తేనే సంచులు తీసుకుపోతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే మంత్రి మమ్ముల్ని పట్టించుకున్న పాపాన పోలేదు అని రైతులు బీజేపీ నేతలకు వివరించారు. బీజేపీ వారు డ్రామా చేస్తున్నారని మంత్రులు విమర్శిస్తున్నారు కదా అని రైతుల వద్ద ప్రస్తావించిన ఈటల రాజేందర్.. దానికి రైతులు స్పందిస్తూ.. సీఎం మంత్రులకు "ఫుట్ బాల్" ఆట మీద ఉన్న ఆసక్తి రైతుల మీద, ధాన్యం కొనుగోళ్ల మీద లేదని రైతులు అన్నారు. కేంద్రం డబ్బులు ఇస్తున్నా వీరు మాత్రం కొనుగోళ్లు చేయలేక పోతున్నారు. మేమందరం మార్పు కోసం ఓటు వేసి సీఎంను మంత్రులను చేస్తే వీరు మాత్రం మమ్ముల్ని పట్టించుకోవడం లేదని సత్యనారాయణ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పొక్కలు పడ్డ సంచులు ఇచ్చారు. పండిన ధాన్యం మొత్తం కొనడం లేదు. కొన్ని సెంటర్స్ లో అసలు కొనుగోళ్లకోసం ఏర్పాట్లు కూడా చేయలేదనీ బీజేపీ నేతల బృందంకు రైతులు తెలియజేసారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్న మీద పగబట్టి ఇంత మోసం చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నాలుగు రోజుల నుంచి మేము తిరుగుతున్నాము ఎక్కడికి వెళ్లినా ఒకటే వేదన ఒకటే దుఃఖం ఇంత శిక్ష ఈ ప్రభుత్వం ఆ మీద ఎందుకు వేస్తుందని రైతులు ఏడుస్తున్నారు. మీరు వస్తున్నారని తెలియగానే బస్తాలు వస్తున్నాయి లారీలు వస్తున్నాయి.. మీరు తిరుగుతుంటే మాకు మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు. వరి ధాన్యం మక్కలు తెల్ల జొన్నలు గోదాములకు చేరుకునేంతవరకు మీ యాత్ర ఆపవద్దు అని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మూర్ఖంగా అనాలోచితంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని ఊహించలేదు. తెల్లజొన్నలు ఎకరానికి 30 క్వింటాలు దిగుబడి వస్తే 10 క్వింటాలు మాత్రమే కొంటామని ప్రభుత్వం చెప్తుంది ఈ ప్రభుత్వానికి బుద్ధి జ్ఞానం ఉందా అని రైతులు అడుగుతున్నారని అన్నారు. అసలు వ్యవసాయ పట్ల వీరికి అవగాహన ఉందా అని ప్రశ్నిస్తున్నారు. మొక్కజొన్నలు 40 క్వింటాళ్లు దిగుబడి వస్తుంటే ఇరవై ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే కొంటామని ప్రభుత్వం ప్రకటిస్తే మిగిలిన మక్కలు ఎక్కడ అమ్ముకోవాలి. సన్ ఫ్లవర్ 5 వేలకు కొనే దిక్కు లేదు.. నూనె గింజలు పండించండి అనే ప్రకటించావు కదా ఎందుకు కొనడం లేదని ప్రశ్నిస్తున్నాను. బిడ్డా ఇదేనా నీ రైతు భరోసా.. ఇదేనా నీ రైతు పాలసీ. కౌలు రైతులకు మార్కెట్ లో ధాన్యం అమ్ముకోవడానికి వీలు లేదు. భూమి యజమాని వచ్చి థంబ్ పెట్టాలి అంటున్నారు. ముంబైలో, దుబాయిలో, హైదరాబాద్ లో ఉన్న రైతు ఎలా వస్తాడు అనే సోయి ఈ ప్రభుత్వానికి ఉందా అని నేను అడుగుతున్నా. నీ పాలసీలు తుగ్లక్ పాలసీలగా ఉన్నాయి. మెదడు లేని పాలసీలుగా ఉన్నాయి. ఇలాంటి పద్ధతులన్నీ పక్కనపెట్టి పండించిన ప్రతి గింజ కొంటానని ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. 2034 వరకు ఉంటానని అనుకుంటున్నావా బాబు.. నీకు కాలం దగ్గర పడిందని అన్నారు. దమ్ముంటే ఇప్పుడే రాజీనామా చేయి ఎన్నికలకు రా నీ సంగతి ఏందో తెలుస్తుంది. ఆ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తొమ్మిదిన్నర ఇల్లు పట్టింది కానీ నీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి మూడేళ్లలోనే తేలిందని రైతులు అంటున్నారు. ఎంత పంట దిగుబడి వస్తుందని అంచనాలు లేవా ఆ మాత్రం బుద్ధి జ్ఞానం లేకుండా పనిచేస్తున్నారా. అంచనాలకు అనుగుణంగా బస్తాలు, హమాలీలు, లారీలు, గోదాములు ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోయారు. మేము రైతులకు భరోసా కల్పించడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి వస్తే రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు బిడ్డ రా ఇక్కడికి తెలుసుకుందాం నీకు రైతుల దగ్గరికి వచ్చే ముఖం దమ్ము లేదు.



# నన్ను ఇష్టపడని వారు మెసేజ్:

ప్రభాస్ హీరోగా నటించిన సలార్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఆ సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయింది శ్రుతీహాసన్. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇప్పుడు సలార్ 2లో నటిస్తుంది. కాగా శ్రుతి కేవలం నటిగానే కాదు సింగర్ గాను తన ప్రతిభ చాటుకుంటుంది. ప్రైవేట్ ఆల్బమ్స్ చేస్తూనే ఛాన్స్ దొరికినప్పుడల్లా సినిమాల్లోనూ పాడుతుంది. మొన్నామధ్య నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలోనూ ఓ పాట పాడింది శ్రుతి. హీరోయిన్ గా, సింగర్ గా రాణిస్తున్న ఈ అమ్మడు స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొడుతుంది. ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమాలో స్పెషల్ సాంగ్ చేస్తుంది శ్రుతి.. ఇటీవలే ఈ సాంగ్ ను విడుదల చేశారు. డాన్స్ ఇరగదీసింది ఈ ముద్దుగుమ్మ.. కాగా మొన్నామధ్య కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాలోనూ ఓ పాటను పాడింది ఈ అమ్మడు. ఈ సాంగ్ గురించి ఆమె మాట్లాడుతూ.. నా జీవితకాలంలో ఎన్నో పాటలు పాడాను.. ప్రేక్షకులను నా సాంగ్స్ ను ఎంజాయ్ చేశారు.. కానీ ఎప్పుడు ఇంత రెస్పాన్స్ రాలేదు. థగ్ లైఫ్ సినిమాలో నేను పాడిన పాటకు మంచి స్పందన వచ్చింది. నన్ను ఇష్టపడని వారు కూడా ఇప్పుడు నాకు మెసేజ్ లు చేశారు. నాన్న సినిమాలో పాట పాడటం నాకు జీవితంలో మర్చిపోలేని అనుభవం. నా లాఫ్ లో మెమరబుల్ సాంగ్ అంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు మరోసారి చక్కర్లు కొడుతున్నాయి.



# 'మస్సా మస్సా' సాంగ్ అదిరిపోయిందంటున్న 'పెద్ది' ఫ్యాన్స్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. భారీ అంచనాల మధ్య రూపొందిన ఈ ప్రతిష్టాత్మక చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను ఆకాశానికెత్తగా.. ఇప్పుడు ప్రమోషన్స్ కూడా అదే స్థాయిలో దూసుకెళ్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనుండగా.. జగపతిబాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ వంటి నటీనటులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో మూవీపై మ్యూజిక్ పరంగా కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 'పెద్ది' ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. బ్యాక్ టు బ్యాక్ ఇంటర్వ్యూలు, ఈవెంట్లు, ప్రెస్ మీట్స్‌తో చిత్ర బృందం ఫుల్ బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భారీ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే మూవీ నుంచి మోస్ట్ అవేటెడ్ ట్రాక్ 'మస్సా మస్సా' సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాట విడుదలైన కొద్ది గంటల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎనర్జిటిక్ బీట్‌లు, ఇన్‌స్పిరేషనల్ లిరిక్స్, రామ్ చరణ్ స్టైలిష్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఏఆర్ రెహమాన్ కంపోజిషన్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. చాలా మంది ఈ పాటను ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే ఈ సాంగ్‌పై అభిమానుల మధ్య ఒక ఆసక్తికరమైన చర్చ కూడా నడుస్తోంది. తెలుగు వెర్షన్ కంటే హిందీ వెర్షన్‌లో 'మస్సా మస్సా' పాట మరింత పవర్‌ఫుల్‌గా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. హిందీ లిరిక్స్, వోకల్స్, బీట్ మిక్సింగ్ ఆడియన్స్‌ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయని అభిప్రాయపడుతున్నారు. దీంతో సోషల్ మీడియాలో తెలుగు వర్సెస్ హిందీ వెర్షన్‌పై డిబేట్ కూడా మొదలైంది. ఇప్పటికే ట్రైలర్‌తో భారీ హైప్ క్రియేట్ చేసిన 'పెద్ది' టీమ్.. ఇప్పుడు 'మస్సా మస్సా' పాటతో ప్రమోషన్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లిందని అభిమానులు చెబుతున్నారు. గ్రామీణ నేపథ్యంలో స్పోర్ట్స్, యాక్షన్, ఎమోషన్స్ తో రూపొందుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తుందనే నమ్మకంతో మెగా అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదల తేదీ ఖరారు!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ లాంగ్ వీకెండ్‌ను టార్గెట్ చేస్తూ ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వరుస హిట్లతో జోరుమీదున్న వెంకీ అట్లూరి, ఈసారి సూర్యతో కలిసి ఒక విలక్షణమైన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాను ప్రేక్షకు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో సూర్య 40 ఏళ్ల అంతర్జాతీయ పిస్టల్ షూటర్ 'సంజయ్ విశ్వనాథ్' పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతుండగా.. సూర్య సరసన యంగ్ బ్యూటీ మమితా బైజు కథానాయికగా నటిస్తుంది. సీనియర్ నటీమణులు రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్, మరియు భవాని శ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి సినిమాటోగ్రఫీని, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



# ఫిదా చేసిన స్టార్ బ్యూటీ..?

సినిమా ప్రమోషన్స్ అనగానే సాధారణంగా స్టార్స్ తమ డ్రెస్సింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కానీ జాన్వీ కపూర్ శైలే వేరు! తాజాగా బెంగళూరులో జరిగిన 'పెద్ది' ప్రమోషన్ ఈవెంట్‌లో ఆమె ధరించిన దుస్తులు, ఆమె ఎంచుకున్న జ్యువెలరీ ఒక మాస్టర్‌క్లాస్‌లా ఉన్నాయి. జాన్వీ కపూర్ ధరించిన ఈ దుస్తులు అనమిక ఖన్నా 'నినాద్' కలెక్షన్‌కు చెందినవి. ఈ డ్రెస్ ఆక్వాబ్లూ రంగులో ఉండి, దానికి ఉన్న ఫ్లోరల్ మరియు సంప్రదాయ మోటిఫ్స్ దుస్తులకు ఒక క్లాసిక్ అందాన్ని ఇచ్చాయి. ముఖ్యంగా ఈ డ్రెస్ యొక్క 'స్ట్రాప్‌లెస్ సిల్హౌట్' జాన్వీ శరీర సౌష్టవాన్ని మరింత అందంగా చూపేలా ఉంది. బాడీజ్ చుట్టూ ఉన్న రూచ్డ్ డీటెయిలింగ్ దుస్తులకు ఒక సరికొత్త టెక్స్చర్‌ను, డైమెన్షన్‌ను జోడించింది. ఈ లుక్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది ఆమె ధరించిన జ్యువెలరీ. అర్చన అగర్వాల్‌కు చెందిన 'గోల్డ్ & డైమండ్ పోల్కీ ఇయర్ కఫ్ ఝుమ్కాలు' ఈ డ్రెస్‌కు హైలైట్ అని చెప్పాలి. సాధారణంగా మెడలో భారీ హారాలు వేసుకోవడం కాకుండా, కేవలం భారీ చెవి పోగులకే పరిమితమై, గ్లామర్‌ను అద్భుతంగా ప్రదర్శించింది. ఈ ఎంపిక ఆమె లుక్‌కు రాయల్ టచ్ ఇచ్చింది. మెడలో ఎలాంటి నగలు లేకపోవడం వల్ల ఆ చెవి కఫ్స్ పూర్తి దృష్టిని ఆకర్షించాయి.

# దీవాన" మూవీ నుంచి 'తెల్లపోరి...' లిరికల్ సాంగ్ రిలీజ్



"దీవాన" వన్ సైడ్ లవ్ స్టోరీ లో ఉన్న మ్యాడ్ నెస్ ప్రేక్షకులకు ఆకట్టుకునేలా చూపించబోతోంది. "దీవాన" సినిమా ఇప్పటికే మ్యూజికల్ గా సక్సెస్ అవుతోంది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'ఇది ప్రేమా .. ఇది ప్రేమా..' ఛాట్ బస్టర్ కాగా..ఇప్పుడు ఎనర్జిటిక్ టీజింగ్ సాంగ్ 'తెల్లపోరి...'ని మేకర్స్ రిలీజ్ చేశారు. తెల్లపోరి...' పాటను సంగీత దర్శకుడు ఈశ్వర్ చంద్ స్వరపర్చి, సాహిత్యాన్ని అందించి పాడటం విశేషం. ఈ పాటకు ది క్రింజ్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ అనే క్యాప్షన్ మంచి జస్టిఫికేషన్ ఇస్తోంది. ఈ పాట ఎలా ఉందో చూస్తే 'తెల్లపోరి, నా తెల్లపోరి బల్లి కంటే తెల్లగుంటది..తెల్లపోరి, నా తెల్లపోరి బల్లి కంటే తెల్లగుంటది., మెత్తమెత్త బుగ్గలు, పందిపిల్ల పెదవులు, గింతకంటే క్యూటు పిల్ల యాడ ఉంటది, బ్రష్ చేస్తున్నా, ఫ్లష్ చేస్తున్నా, గా పిల్ల మొఖమే తిరుగుతుంటది, నా బండి మీద స్టిక్కర్ ఆమె పేరు మీదే, పాస్ వర్డ్ నెంబర్ అంటే ఆమె బర్త్ డే, ఇంతమంచి ఫీలింగ్ కావాలనంటే లవ్ లోనే శాతనైతదే.. 'అంటూ ఫన్నీగా ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

పాటలోని కాన్సెప్ట్ లకు యాప్ట్ అయ్యేలా డిజైన్ చేసిన కొరియోగ్రఫీ, డిఫరెంట్ లొకేషన్స్ లో చేసిన పిక్చరైజేషన్ ఈ సాంగ్ కు హైలైట్ గా నిలుస్తున్నాయి. ఈ వన్ సైడ్ లవ్ స్టోరీ ఇప్పటికే సాంగ్, టీజర్ వంటి ప్రమోషనల్ కంటెంట్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. "దీవాన" సినిమా టీజర్, సాంగ్స్ సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. యూత్ ఆడియెన్స్ లో "దీవాన" సినిమా పట్ల మంచి క్రేజ్ ఏర్పడుతోంది. ఈ చిత్రాన్ని అర్థ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్నేహ మణిమేగలై మరియు దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**